శ్రీ మహాగణాధిపతయే నమః　　శ్రీ గురుభ్యోనమః　　శ్రీమాత్రేనమః



శ్రీ ప్రణవపీఠాధిపతి, అభినవశుక

త్రిభాషామహాసహస్రావధాని

బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురుదేవులు

# భృగుకృత శ్రీ శివస్తోత్రం



**సేకరణ:** పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు శ్రీ కృష్ణ దేవాలయం, యాదవ్ నగర్, నాగోల్, హైదరాబాద్ నందు 63 రోజులు ప్రవచించిన సంపూర్ణ శ్రీ స్కాంద పురాణం నుండి

**ఫలశ్రుతి:** ఇది భృగువు చేసిన గొప్పస్తోత్రం. ప్రతిదినము ఒక్కసారి ఈ స్తోత్రము పఠించినవారికి కోపము తొలగుతుంది. తెలివితేటలతో పనులు జరుపుకునే శక్తి కలుగుతుంది. తెలివిగా అనవసరంగా కోపంతో ఎవరినీ తిట్టకుండా పనులు చేయించుకునే చాకచక్యమును ప్రసాదించే స్తోత్రం.

భృగువు రచించిన ఈ 3 శ్లోకాలు ప్రతిదినము చదువుకుంటే క్రోధం తగ్గుతుంది. తద్వారా తపశ్శక్తి పెరుగుతుంది. పదిమందిని ఆకట్టుకునే శక్తి పెరుగుతుంది.

1. ప్రణిపత్య భూతనాథం
భవోద్భవం భూతిదం భయాతీతం
భవభీతో భువనపతే
విజ్ఞప్తుం కించిదిచ్ఛామి ||

2. త్వద్గుణ నికరాన్ వక్తుం
కాశక్తిః మానుషస్యాస్య
వాసుకిరపి న తావద్వక్తుం
వదనసహస్రం భవేద్యస్య ||

3. భక్త్యా తథాపి శంకర
శశిధర కరజాల ధవలితాశేష
స్తుతిముఖరస్య మహేశ్వర
ప్రసీద తవ చరణ నిరతస్య ||

సమస్తభూతములకు అధినాయకుడవైన నీకు నమస్కారం. నువ్వు పుట్టుటకు మూలకారకుడివి, కానీ నీకు పుట్టుక లేదు. సర్వజీవులను పుట్టించి, వారికి ఆహారం, సంపదలు ప్రసాదించి, చివరకు నీలో లయం చేసుకుంటావు. సర్వభయాలకు అతీతుడవు, నిన్ను తలచుకున్నవారికి భయముండదు. నీ అపూర్వ గుణములు, మహిమలు వర్ణించడానికి మనిషికి శక్తి ఎక్కడిది ? శివుని శక్తిని వర్ణించడానికి ఆయన మెడలో ఉన్న వెయ్యి పడగలు, రెండువేల నాలుకలు గల వాసుకికే సాధ్యం కాలేదు. ఇక మానవుడు వర్ణించడానికి వీలుకానట్టి అపారవిభూతిమహిమ నీ వద్ద ఉందని పలు విధాల స్తుతించాడు.

*సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు*　　*బలం గురోః ప్రవర్ధతాం*　　*సమస్త లోకాః సుఖినో భవంతు*